నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం, 08 ఫిబ్రవరి, 2024
పేజీలు - 4

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై..

# గళం విప్పి మాట్లాడుతాం



- శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, బీహార్ ఎమ్మెల్యేలు
- స్వరంగ మార్గంలో విద్యుత్ సరఫరా విధానంపై ఎమ్మెల్యేలు ఆరా...
- స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బీహార్ ఎమ్మెల్యేలు

2లో





# మనపాలన చూసి ప్రతిపక్షాలు ఈర్ష్యపడాలి

## పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 07: పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచ సంతోష్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన వివిధ గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి వారు గ్రామాల్లో జరుగు అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఝాన్సీ రెడ్డి,యశస్విని రెడ్డి లు ఉన్నారని కితాబిచ్చారు. అది గమనించి పాలన చేయాలని నాయకులకు దిశ నిర్దేశం చేశారు. మన ప్రభుత్వ పాలనలో ఎవరికి అన్యాయం జరిగిన ఊరుకునేది లేదని మీ పాలన చూసి ప్రతిపక్షాలు ఈర్ష పడాలని అన్నారు. మన ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం పెట్టుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దని నాయకులకు సూచించారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత మాది మీ సహకారం దేనని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించండి, పెండింగ్లో ఉన్న పనులన్నీ తెలియజేస్తే వాటన్నింటినీ త్వరలోనే పూర్తి చేసుకుందామని అన్నారు . బుధవారం గృహజ్యోతి పథకానికి శ్రీకారం చుట్టడంతో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, మనకు 200 యూనిట్లు ఉచితంగా పొందే లబ్ధిదారులు నేటి నుండి మీ ఇంటి వద్దకు వచ్చే ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు మీటర్ రీడింగ్ బిల్లు కొట్టేవారికి మీయొక్క రేషన్ కార్డు ఆధార్ కార్డులను చూపిస్తే చాలు అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎగిరేల కష్టపడాలని,మీకోసం మేము కష్టపడి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని నాయకులకు కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, అనేపురం వెంకన్న గౌడ్, వివిధ గ్రామాల ఎంపీటీసీ,అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి అభివృద్ధికి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ..

తాను విద్యను అభ్యసించిన విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్): అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా సమావేశమై వనపర్తి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై చర్చించారు. ఎమ్మెల్యే చెప్పిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ వనపర్తి అభివృద్ధికి అన్ని రకాలుగా పూర్తిస్థాయిలో సహా సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో విద్యనభ్యసించిన పాఠశాల

మిగతా2లో

# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై గళం విప్పి మాట్లాడుతాం





- **శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేందాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, బీహార్ ఎమ్మెల్యేలు**
- **స్వరంగ మార్గంలో విద్యుత్ సరఫరా విధానంపై ఎమ్మెల్యేలు ఆరా...**
- **స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బీహార్ ఎమ్మెల్యేలు**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 7:** శ్రీశైల మల్లికార్జున స్వామి నీ వారికి బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తోపాటు బీహార్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది తదానంతరం తిరుగు ప్రయాణంలో శ్రీశైల ఎడమ గట్టు జల విద్యుత్తు కేంద్రం స్వరంగ మార్గంలో ఉన్న పవర్ హౌస్ లను సందర్శించడం జరిగింది. అక్కడ జల విద్యుత్ పరికరాలు ఏ విధంగా పనిచేస్తున్నాయని విద్యుత్ సరఫరా, వారి విధివిధానాలను బీహార్ రాష్ట్ర ఎమ్మెల్యేలు అడిగి తెలుసుకున్నారు. జల విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగులతో స్వయంగా బీహార్ ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎమ్మెల్యే వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న అసెంబ్లీలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై గళం విప్పి మాట్లాడుతానని వారికి భరోసా ఇచ్చాడు. అంతకుముందు శ్రీశైలం లో నూతనంగా నిర్మించిన తెలంగాణ ఆర్యవైశ్య సత్రానికి బీహార్ ఎమ్మెల్యేలు చేరుకున్నారు. అక్కడే అల్పాహార కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సత్రం డైరెక్టర్లు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యేతో పాటు బీహార్ ఎమ్మెల్యేలు 17 మంది కి సన్మానం చేయడం జరిగింది. శ్రీశైల శివ క్షేత్రంలో ఆర్యవైశ్యులు ఇలాంటి సత్రాలు ఏర్పాటు చేసి పలువురికి ఉచితంగా భోజనం వసతి కల్పించడం పై ఎమ్మెల్యేలు వర్షం వ్యక్తం ప్రకటించారు. రెండు రోజులపాటు నల్లమల్లలో బీహార్ ఎమ్మెల్యేలు నల్లమల్ల అందాలను తిలకిస్తూ మంత్రముగ్ధులు అయ్యారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు బచ్చ రామకృష్ణ, మల్లికార్జున సత్రం ఉపాధ్యక్షుడు విసనకరల చంద్రకుమార్, వంగూరు వెల్దండ మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడిచెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, ఆకుతోట లక్ష్మీనారాయణ, సత్రం డైరెక్టర్లు పోలిశెట్టి చిదంబరం, మిడిదొడ్డి చంద్రశేఖర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్లు ఫిబ్రవరి నెలాఖరు వరకు బియ్యం అందజేయాలి

- **లేదంటే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం**
- **మిల్లర్ల సమావేశంలో కలెక్టర్ హెచ్చరిక**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీను జగత్ పల్లి):** మిల్లర్లు కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఈనెలాఖరు వరకు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిల్లర్ల సమావేశానికి ఆయనతోపాటు అదనపు కలెక్టర్ తిరుపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నుంచి ఇప్పటివరకు మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని మర పట్టించి ఎఫ్సిఐకి అందించిన బియ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్సిఐకి బియ్యం చెల్లించని వారికి రబీ సీజన్లో ధాన్యం ఇవ్వలేదని అయినప్పటికీ పెండింగ్ లో ఉన్న బియ్యాన్ని ఇప్పటికీ ఇవ్వకుంటే రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లుల్లో మర ఆడించిన బియ్యం ఎఫ్సిఐ కి పంపితే దాన్యం దింపుకోవడంలో అక్కడ ఏమైనా ఇబ్బందులు ఉంటే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. 20 రోజుల్లో ఏ విధంగా బియ్యం ఇవ్వగలరో లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి వెళ్లాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి రైస్ మిల్లు రోజులో రెండు షిఫ్టులు మిల్లింగ్ చేయాలని ఏ ఒక్క రైస్ మిల్ కూడా మిల్లింగ్ చేయకుండా ఉండే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్ ఉపాధ్యక్షులు పరమేష్ సివిల్ సప్లై డీటీలు పాల్గొన్నారు.

# పెద్ద మనసున్న అచ్చంపేట పద్మశాలీలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 7 :** ప్రభుత్వ ఆసుపత్రిలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ వట్వర్లపల్లి గ్రామస్తురాలు రంగ నిర్మల మరణించడం జరిగింది అని పద్మశాలి సంఘం అధ్యక్షులు కోటకిశోర్ తెలిపారు. వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బంది పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి అచ్చంపేట పద్మశాలీయుల సహకారంతో 25 వేల రూపాయలు జమ చేయడం జరిగింది అని, పద్మశాలి సంగం నాయకులు ఆధ్వర్యంలో వట్వర్లపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దాసుపత్రి శకుంతల, రంగినేని రవీందర్, కర్నాటి సుధాకర్, కుటుంబ సభ్యులు రంగ రాములు, శివ, కర్నాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వనపర్తి అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ..

(మొదటిపేజీ తరువాయి)

జూనియర్, కాలేజ్ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వనపర్తి లోనీ విద్యాసంస్థల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని పాలిటెక్నిక్ కళాశాల జూనియర్ కళాశాల పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టేందుకు సహకారం అందిస్తానని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించాడానికి ముఖ్యమంత్రి నిధుల మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టవలసిన అనేక అంశాలపై ఇరువురు చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

- **దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సమీపంలో రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దళిత రిజర్వేషన్ పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగ, అంబేద్కర్ ఫౌండేషన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిమల్లె వినోద్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ మృతి

- **రెడ్ క్రాస్ సేవలకు తీరని లోటు**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ మృతి చెందారు. రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పని చేస్తూ తహసిల్దార్ గా పదవీ విరమణ పొందిన అనంతరం విశ్రాంతి తీసుకునే సమయంలో వయసుతో నిమిత్తం లేకుండా సామాజిక సేవలు అందించే దృక్పథంతో రెడ్ క్రాస్ సొసైటీ కి ఎనలేని సేవలు అందించారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ తో పాటు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉండే ఆయన మంగళవారం అర్ధరాత్రి ఆకస్మిక మృతి చెందడంతో రెడ్ క్రాస్ సొసైటీ కి తీరని లోటు ఏర్పడిందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని కోరారు.

# అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి





## ● అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ డిసి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి రాష్ట్రంలోనే ఉప్పల్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు అందరూ తమ డివిజన్ పరిధిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, చేతన హరీష్ బండారి శ్రీవాణి వెంకట్రావు ఎమ్మార్వో నరసింహారెడ్డి ట్రాఫిక్ సీఐ అశోక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతర.. ఆన్‌లైన్‌లోనూ మొక్కులు చెల్లించుకోవచ్చు..






**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 07:** గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క-సారక్క జాతరకు మేడారం సిద్ధమైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జారతగా పేరున్న ఈ జాతరకు భారీగా భక్తులు తరలి వస్తారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క-సారక్క జాతరను అత్యంత ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిశ్చయించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారంలో ఏర్పాట్లను గిరిజన బిడ్డ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. ఈసారి మేడారం జాతరకు కోటికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇందకు తగ్గట్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే మేడారం అనగానే మనకు సమ్మక్క సారక్క గుర్తుకొస్తారు. సమ్మక్క-సారక్క అనగానే బంగారం(బెల్లం) గుర్తుకు వస్తుంది. ఈ జాతరకు వెళ్లే వారు దాదాపు అందరు నిలువెత్తు బంగారం అమ్మవారికి సమర్పిస్తారు. అయితే కొంత మంది జాతరకు వెళ్లలేని పరిస్థితిలో ఉంటారు. వారి కోసం దేవాదాయ శాఖ ఆన్ లైన్ సేవలు ప్రవేశపెట్టారు. ఉదాహరణకు మీరు మీరు 60 కిలోలు ఉంటే.. కిలోకు రూ.60 చొప్పున రూ.360 చెల్లించాలి. ఈ సర్వీస్ ను మంత్రి కొండా సురేఖ బుధవారం ప్రారంభించారు. అంతే కాదు పోస్టాఫీస్ ద్వారా మేడారం ప్రసాదం పొందే అవకాశం కూడా కల్పిస్తున్నారు. మేడారం వెళ్లి నిలువెత్తు బంగారం సమర్పించే వారు తప్పకుండా ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకెళ్లాలి. మీరు అక్కడ బెల్లం కొనుగోలు చేయాలంటే ఆధార్ జిరాక్స్ సమర్పించాలి. మేడారంలో బెల్లం కొనుగోలు చేసిన భక్తుల వివరాలు ఇవ్వాలని ఎక్సైజ్ శాఖా వ్యాపారులను ఆదేశించింది. దీంతో వ్యాపారులు బెల్లం కొనే వారి వద్ద ఆధార్ జిరాక్స్ తీసుకోనుంది.

# రాయికోడ్ జరాసంఘం మండలాల బీసీ సంఘం నూతన కమిటీ ఏర్పాటు





**నేటి ఫోకస్ న్యూస్, రాయికోడ్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి మోహన్, జహీరాబాద్ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని సుదర్శన్ నేత రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాయికోడ్ ఝరాసంగం మండలాల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాయికోడ్ మండలం అధ్యక్షులుగా బోయిని శేఖర్, జరాసంఘం మండల అధ్యక్షులుగా సంగమేష్ , ప్రధాన కార్యదర్శిగా కే.సంగమేష్, సిరూర్ గ్రామ అధ్యక్షులుగా శివరాజ్ కుశ్నూర్ అధ్యక్షులుగా నర్సింలు మైబాత్పూర్ అధ్యక్షులుగా వెంకట్ హస్నాబాద్ అధ్యక్షులుగా మేడికుందె గోపాల్, యూసుపూర్ అధ్యక్షులు గా బోయిని గోపాల్ నల్లంపల్లి అధ్యక్షులుగా నరేష్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జహీరాబాద్ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గోపాల్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి రాములు, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మీడియా ఇంచార్జి బాలకృష్ణ మరియు వివిధ మండలాల నాయకులు గ్రామాల నాయకులు యువకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పుండరీకమునకు ఘనంగా వీడ్కోలు

**నేటి ఫోకస్, ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో పద్మశాలి కర్దాసు పుండరీకము గారు నారాయణఖేడ్ నుండి పదోన్నతి పై వికారాబాద్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంగారెడ్డి జిల్లా లో 1992 సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్ గా ఉద్యోగములో చేరి, ఆ తర్వాత 2015 సంవత్సరంలో పోలీసు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, ఆ తర్వాత 2023 సంవత్సరంలో నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు ASI గా పదోన్నతి పొందినారు. సంగారెడ్డి జిల్లాలో 32 సంవత్సరాల పాటు పోలీసు ఉద్యోగం విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మరియు ప్రజల మన్నలను పొందినారు. 317 GO ప్రకారంగా అనుసరించి సంగారెడ్డి జిల్లా నుండి వికారాబాద్ జిల్లా కు బదిలీ పై వెళ్ళుచున్న అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము కు తేది 04.02.2024 నాడు నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ శ్రీ విధ్యాచరణ్ రెడ్డి SI మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## STPని త్వరగా ప్రారంభించాలి

### ● అధికారులతో కలిసి సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్టిపిని అధికారులతో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 32 కోట్ల రూపాయల వ్యయంతో హెచ్ఎంటి పెద్ద చెరువు పై నిర్మించిన 17.5 MLD సామర్థ్యం కలిగిన ఎస్ టి పి ని గత ప్రభుత్వం ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభించ లేకపోయింది . ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్ టి పి ని తొందరగా ప్రారంభించి ఉపయోగంలోకి తేవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరడం జరిగింది. ఎస్ టి పి మొత్తం 27.5 MLD సామర్థ్యం కలిగిన మురికి నీటి శుద్ధి పనులు ప్రారంభిస్తే హెచ్ఎంటినగర్ చెరువులోకి వచ్చే చేరుతున్న కలుషిత నీరు మురుగునీరు శుద్ధి చేయబడతాయి తద్వారా చెరువులో గుర్రపు డెక్క పెరగడం తగ్గుతుంది అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో దోమల బెడద తగ్గుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్రహ్మణ్యం డీజీఎం నాగేశ్వరరావు మరియు బారాసా నాయకులు సాయి జన్ శేఖర్, మల్లికార్జున్ గౌడ్, విట్టల్ యాదవ్,అశ్వద్ధామ రెడ్డి, భూపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,కట్ట బుచ్చన్న గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించి ప్రజలకు సంపూర్ణ అవగాహన...





● హెడ్ కానిస్టేబుల్ శివాజీ

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 7:** ప్రస్తుత సమాజంలో రోజురోజుకు సైబర్ నేరగాళ్ల సంఖ్య పెరిగిపోతుందని, సైబర్ నేరగాలను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున ప్రజలకు అందుబాటులో ఉంటూ సైబర్ నేరలపై ప్రత్యేక దృష్టి పడుతుందని ఈగలపెంట హెడ్ కానిస్టేబుల్ శివాజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి బుధవారం మాట్లాడుతూ..... మీకు గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా సరే ఫోన్లో ద్వారా, లేదా ఆన్లైన్ మెసేజ్ ల ద్వారా మోసాలకు పాల్పడినట్లు మా దృష్టికి తీసుకొస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం మోసాలకు పాల్పడే వ్యక్తులు ఏదో ఒక రూపంలో ప్రజలను మోసం చేయడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఈ




సందర్భంగా గుర్తు చేశారు. ఎవరైనా మీ మొబైల్ లకు ఫోన్ చేసి మీ అకౌంట్లో డబ్బులు మాయమైనవి, లేదా మీ ఫోన్ నెంబర్ కు ఒక నెంబరు వచ్చింది వెంటనే ఓటీపీ నెంబర్ చెప్పండి అంటూ సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో ఫోన్లు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి అపోహాల మాటలు ప్రజలు ఎవ్వరు నమ్మొద్దని గుర్తు చేశారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామ సమీపంలో ఉన్న పాత శివాలయం దగ్గర ఈగలపెంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులు, బాటసారులు, ప్రజలకు ఒకచోట కూర్చోబెట్టి సైబర్ నేరగాళ్లపై సంపూర్ణ అవగాహన చేపట్టడం జరిగింది. మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తే తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఈగలపెంట ఏఎస్ఐ శివాజీ అన్నారు. అపరిచితుల వ్యక్తులు, సోషల్ మీడియాలో స్నేహం మంచిది కాదన్నారు. గూగుల్లో కస్టమర్ కేర్ ప్రజలు మోసపోవద్దని గుర్తు చేశారు. ఇతరత్రా వెబ్సైట్స్ అంటూ, ఫోన్ ఇమెయిల్ నమ్మవద్దన్నారు. మీకు అనుమానం వచ్చినట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే ఫిర్యాదు చేయాలని గుర్తు చేశారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని అవగాహన కార్యక్రమంలో ప్రజలకు సంపూర్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ బాలకృష్ణ, నరేష్, సుక్య నాయక్ లతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు








**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 7 :** మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో మరియు యాధ్గరిపల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య కార్మికులతో కలిసి నాలలు తీసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పారిశుధ్య వారోత్సవాలు నిర్వహిస్తుంది. ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు. దోమల నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం కావున ప్రతిఒక్కరూ మరియు అధికారులు పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా బాధ్యతయుతంగా ఉండి పరిశుభ్రంగా చేయాలి అన్నారు. త్వరలోనే పరిశుభ్రంగా ఉంచుకునే ఉత్తమ గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామానికి మా నుంచి ప్రత్యేక బహుమతి కూడా అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ, యం.ఆర్.ఓ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.టీ.సీ లు సర్పంచులు, గ్రామ కార్యదర్శిలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## శివాలయం దగ్గర మంచినీటి ఎద్దడి

● భక్తులకు నీటి కొరత
● శివాలయ కౌల్య గురుస్వామి ఆవేదన





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 7:** గత ఆరు నెలల నుండి మంచినీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు కౌల్యస్వామి అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి రెండు కిలోమీటర్ల లో ఉన్న శివాలయం దగ్గర గత ఆరు నెలల నుండి మంచినీటితో సతమతమవుతున్నామని గురుస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి పైన శివాలయం ఉన్నది. ఈ శివాలయం అటవీ మార్గానికి అనుసరించుకొని ఉండడం పట్ల సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు అక్కడ కాసేపు సేద తీర్చుకోవడానికి పర్యాటకులు భక్తులు అధిక సంఖ్యలో ఆగి చేర్చుకుంటున్నారు. వారికి కనీసం త్రాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గురుస్వామి కౌల్య తెలిపారు. గతంలో మిషన్ భగీరథ ద్వారా నీటి సౌకర్యం బాగానే ఉండేదని, అటవీ శాఖ అధికారులు నీళ్లను రాకుండా తొలగించడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫోకస్ న్యూస్ తో బుధవారం తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణం దగ్గర పర్యాటకులకు మంచినీటి వసతి కల్పించలని కోరారు. అడవి ప్రాంతంలో ఉన్న శివాలయం దగ్గరకు మంచినీటి సౌకర్యం వచ్చే విధంగా చూడాలని కోరారు.

